క్లుప్తంగా

బీరప్ప జాతరకు విరాళం



నిర్వాహకులకు నగదు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకుడు సత్యనారాయణచారి

షాబాద్: దేవాలయాల అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని కురుమ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సూద యాదయ్య పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని హైతాబాద్ గ్రామంలో నిర్వహిస్తున్న బీరప్ప జాతరకు అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వడ్ల సత్యనారాయణచారి రూ.45వేల రూపాయల విరాళం నిర్వాహకులకు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని సూచించారు. పురాతన దేవాలయాల అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ర్యాకల శేఖర్, మాజీ ఉపసర్పంచ్ గోపాల్, రాజుగౌడ్ ఉన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

స్విమ్మింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి



మాట్లాడుతున్న చంద్రశేఖర్‌రెడ్డి

మొయినాబాద్‌రూరల్: విద్యార్థులు క్రీడల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని స్విమ్మింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, బ్యాడ్మింటన్ క్రీడాకారిణి అభిలాషా అనీశ్, చలన చిత్ర నటి గీతాభాస్కర్ పేర్కొన్నారు. మండల పరిధిలోని హిమాయత్‌నగర్ సమీపంలో గల పల్లవి ఇంటర్నేషనల్ పాఠశాలలో స్పోక్స్, స్ప్రేట్స్ అనిర్వేద క్రీడా వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని కళాశాల బృందం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించినప్పుడే విజ్ఞానవంతులుగా ఎదుగుతారని సూచించారు. క్రీడలు శారీర దారుఢ్యానికి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల సీఈఓ మల్కయసేశ్వి, ప్రిన్సిపాల్ మాధభూషిణి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే



అమ్డాపూర్‌లో సర్వే నిర్వహిస్తున్న హెచ్‌ఎం నరేందర్‌రెడ్డి

మొయినాబాద్‌రూరల్: సమగ్ర కుటుంబ సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యుమరేటర్లు పారదర్శకంగా పనిచేయాలని ఎంపీడీఓ సంధ్య సూచించారు. మండలంలో నిర్వహిస్తున్న సమగ్ర సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా పూర్తి వివరాలు సేకరించాలని తెలిపారు. కుటుంబ సభ్యులతో చర్చించి పూర్తి వివరాలను ఫారంలో పొందుపరచాలని సూచించారు. అమ్డాపూర్‌లో పాఠశాల హెచ్‌ఎం నరేందర్‌రెడ్డి ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారని తెలిపారు.

క్రీడాపోటీల్లో విద్యార్థుల ప్రతిభ



ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

చేవెళ్ల: నగరంలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో జరిగిన యూత్ రోలర్ స్కేటింగ్ హైదరాబాద్ రీజనల్ స్థాయి క్రీడా పోటీల్లో చేవెళ్ల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ నెల 17న జరిగిన క్రీడాపోటీల్లో మండల పరిధిలోని వివేకానంద పాఠశాల తరఫున 30 మంది విద్యార్థులు వివిధ క్రీడాపోటీల్లో పాల్గొన్నారు. అందులో 13 మంది గోల్డ్ మెడల్, 7 మంది సిల్వర్ మెడల్, 10 మంది బ్రాంజ్ మెడల్ సాధించి ప్రతిభ చాటారు. ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌లో రెండోస్థానంలో నిలిచారు. క్రీడల్లో ఉత్తమ ప్రతిభచాటిన విద్యార్థులను సోమవారం పాఠశాల కరెస్పాండెంట్ డాక్టర్ కోరడాల నరేశ్, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జానమ్మ చెరువును అభివృద్ధి చేస్తాం

- సుందరీకరణకు రూ.2కోట్లు మంజూరు
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



చెరువు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్‌రూరల్: పట్టణంలోని జానమ్మ చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని జానమ్మ చెరువు సుందరీకరణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు చెరువును అభివృద్ధి చేస్తామన్నారు. జానమ్మ చెరువు అభివృద్ధికి ప్రభుత్వం రూ.2కోట్లు మంజూరు చేసిందని, ఈ నిధులతో మొదటిదశలో చెరువు కట్టపై వాకర్స్ ట్రాక్, ఫ్లాట్‌ఫాం, రేలింగ్ వంటి అభివృద్ధి పనులను చేపడతామన్నారు. తర్వాత దశలో చెరువు సుందరీకరణ పనులను ప్రారంభిస్తామని తెలిపారు. నాయకులు అధికారంలోకి వచ్చాక రాజకీయాలను పక్కన పెట్టి నిస్వార్థంగా అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. గత పాలకులు గద్దెనెక్కాక తమ స్వార్థ రాజకీయాల కోసం అభివృద్ధి పనులను అడ్డుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి వివక్షతకు తావు లేకుండా ప్రజలకు సుస్థిరమైన పాలన అందిస్తుందన్నారు. ప్రజాపాలనలో ప్రజలందరికీ అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అందించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ప్రజల కోసం పని చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మరింత అభివృద్ధితో ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, కమిషనర్ వెంకన్న, కౌన్సిలర్ శ్రావణి, నాయకులు విశ్వం, కొంకళ్ల చెన్నయ్య, మహ్మద్ అలీఖాన్ బాబర్, ఎండీ.ఇబ్రహీం, జమృద్‌ఖాన్, బస్వం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషిచేయాలి

పురాతన దేవాలయాలను అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం పట్టణంలోని శివ మారుతీ గీతా అయ్యప్ప మందిరంలో రాజగోపురం నిర్మాణానికి ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే రూ.1లక్ష 11వేలు, నందారం అశోక్‌యాదవ్ రూ.5లక్షల 16వేలు, లష్కర్ ఆంజనేయులు రూ.5లక్షలు, వెంకటేశం గుప్తా తన కమారుడు రాఘవేందర్‌గుప్తా స్మారకార్థం రూ.13 లక్షల విరాళాన్ని ప్రకటించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వంద సంవత్సరాల చరిత్ర కలిగిన ఆలయానికి రాజగోపురం నిర్మాణ పనులను ప్రారంభించడం పూర్వజన్మ సుకృతమన్నారు. ఆలయ అభివృద్ధికి భక్తులు తోడ్పాటునందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, మాజీ ఎంపీపీ ప్రకాశ్‌గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు లష్కర్ ఆంజనేయులు, నందీశ్వర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వేదపాఠశాల అభివృద్ధికి కృషి

ఫరూఖ్‌నగర్ మండలం కిషన్‌నగర్ శివారులోని వేద పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం వేద పాఠశాల ఆవరణలోని కాశీ విశ్వనాథుడికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాశీ విశ్వనాథుడి ఆలయంలో అర్చన పూజా కార్యక్రమాల కోసం ఎమ్మెల్యే కాశీ జగద్గురు చంద్రశేఖర శివాచార్య స్వామికి రూ.1.25లక్షలు అందజేశారు. కార్యక్రమంలో విశ్వం, బసవేశ్వర్, భువనేశ్వర్, కాశీనాథ్, సంగయ్య, కొంకళ్ల చెన్నయ్య, కట్ట వెంకటేశ్‌గౌడ్, నందు, వీరేశం, శేఖర్, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.



రాజగోపురం నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

కొందుర్గు: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం జిల్లేడ్ చౌదరిగూడ మండలం ముష్టిపల్లిలో నవనారసింహస్వామి దేవాలయ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు, హోమం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ నిత్య జీవితంలో కొంత సమయం దైవారాధనకు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

ఏఓ నిషాంత్‌కుమార్



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఏఓ

షాద్‌నగర్‌రూరల్: రైతులు వరి ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని మండల అగ్రికల్చర్ అధికారి(ఏఓ) నిషాంత్‌కుమార్ అన్నారు. సోమవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని ఎలికట్ట సమీపంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఓ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. పంట చేతికి వచ్చే సమయంలో దళారులు గ్రామాల్లో తిరుగుతూ రైతులను మోసాలకు గురిచేసే అవకాశాలు ఉంటాయన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధరను అందిస్తుందన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట

ఎమ్మెల్యే కాలె యాదయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి

షాబాద్: మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే కాలె యాదయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పహిల్వాన్ చెరువు, చందనవెల్లి పెద్ద చెరువుల్లో చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగా సబ్సిడీపై చేపపిల్లలను అందిస్తుందని, ముదిరాజ్‌లు రాజకీయంగా, ఆర్థికంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని సూచించారు. చెరువుల్లో పెంచిన చేపపిల్లలను స్థానిక ప్రజలకు ఉపయోగపడేలా చూడాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, సహకార సంఘం మాజీ చైర్మన్ చల్లా రాంరెడ్డి, ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, అశోక్, మాజీ సర్పంచ్ బండ మహేందర్‌గౌడ్, ఖాజామీయా, రవీందర్‌నాయక్, మునగపాటి నర్సింలు, నాయకులు రాహుల్‌గుప్తా, సంజీవరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, కుద్దూస్, చేవెళ్ల స్వామి, మాధవరెడ్డి, అన్వర్, లింగం, శ్రీనివాస్, మల్లేశ్, కృష్ణ, సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.



చందనవెల్లి పెద్ద చెరువులో చేప పిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే, తదితరులు

ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

షాబాద్: ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్యే కాలె యాదయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని హైతాబాద్ గ్రామంలో నిర్వహిస్తున్న బీరప్ప ఉత్సవాల్లో వారు పాల్గొన్నారు. అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ, కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సదానందం, కురుమ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సూద యాదయ్య, నాయకులు తదితరులు ఉన్నారు.

బస్టాండ్‌లో వసతుల కల్పనకు కృషి

గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మధుసూదన్‌రెడ్డి



బస్టాండ్‌ను పరిశీలిస్తున్న మధుసూదన్‌రెడ్డి

షాబాద్: నాగర్‌గూడ బస్టాండ్‌లో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ద్వారా కృషి చేస్తామని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని నాగర్‌గూడ బస్టాండ్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బండ మహేందర్‌గౌడ్ మాట్లాడుతూ.. బస్ స్టేషన్‌లో మౌలిక వసతులు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రతిరోజు ఈ బస్టాండ్‌కు 30 గ్రామాల ప్రజలు, విద్యార్థులు వస్తుంటారని చెప్పారు. వారికి కుర్చోవడానికి కుర్చీలు లేవు. మూత్రశాలలు, మరుగుదొడ్లు లేక ప్రయాణికులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మధుసూదన్‌రెడ్డికి వివరించారు. ఆయన వెంటనే స్పందించి రవాణా శాఖ మంత్రితో మాట్లాడి బస్టాండ్‌లో మౌలిక వసతులు కల్పించేందుకు తనవంతు కృషి చేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, నాయకులు ఖాజామీయా, రవీందర్‌నాయక్, జంగయ్య, సత్తయ్య, శేఖర్, తదితరులు ఉన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి



ఎమ్మెల్సీని శాలువాతో సన్మానిస్తున్న నాయకులు

షాద్‌నగర్: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఫరూఖ్‌నగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న భవానీ మాత దేవాలయ నిర్మాణానికి ఎమ్మెల్సీ రూ.4లక్షల 4వేల 444, నందారం అశోక్ యాదవ్ రూ.2లక్షల 2వేల 222లను విరాళంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలన్నారు. భగవన్నామస్మరణతో ముక్తిమార్గం లభిస్తుందన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ సన్మార్గంలో నడుచుకోవాలని సూచించారు. ఆలయాల అభివృద్ధికి భక్తులు తనవంతు సహకారాలు అందించాలని కోరారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు నవీన్‌కుమార్‌రెడ్డి, అశోక్ యాదవ్‌ను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, కౌన్సిలర్ బచ్చలి నర్సింహ, నాయకులు యాదగిరి, కృష్ణ, సాదిక్, తదితరులు పాల్గొన్నారు.

కళాశాల నిర్మాణానికి సహకారం



ఎమ్మెల్యేకు చెక్కు అందజేస్తున్న దాతలు

షాద్‌నగర్: పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి డాక్టర్ రజిత, గిరి దంపతులు సోమవారం రూ.5లక్షల విరాళం చెక్కును ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సామాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. కళాశాల భవన నిర్మాణానికి దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. అనంతరం దాతలను ఆయన శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ప్రకాశ్‌గౌడ్, నాయకులు విశ్వం, చెన్నయ్య, చంద్రశేఖర్, కృష్ణారెడ్డి, మల్లారెడ్డి పాల్గొన్నారు.

సమాఖ్య అభివృద్ధికి కృషి చేయాలి

ఏపీఎం భగవంతు



చేవెళ్ల: మహిళా సంఘాల అభివృద్ధిపై చర్చిస్తున్న సంఘాల సభ్యులు

కేశంపేట: మండల మహిళా సమాఖ్య అభివృద్ధికి అందరూ కృషి చేయాలని ఏపీఎం భగవంతు అన్నారు. మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య భవనంలో ఇందిరా మహిళా శక్తి వారోత్సవాల్లో భాగంగా ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీఎం మాట్లాడుతూ.. మహిళలు సంఘాల్లో సభ్యులుగా లేనివారిని గుర్తించి సంఘంలో చేర్పించాలన్నారు. బ్యాంక్ లింకేజీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో మహిళలు ప్రమాదబీమా, రుణబీమాతో పాటు డ్వాక్రా బజారుల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలకు చైర్మన్‌ల ఏర్పాటు, ఎంటర్‌ప్రైజెస్‌ల ఏర్పాటు, వడ్డీ లేని రుణాలు, పాఠశాల విద్యార్థులకు యూనిఫాంల తయారీ తదితర విషయాలను ఈ సమావేశంలో చర్చించారు. కార్యక్రమంలో సీబీఓ ఆడిటర్ యాదగిరి, సీసీలు రాంచంద్రయ్య, నర్సింహ, తిరుపతమ్మ, మల్లేశ్‌తో పాటు భాగ్యలక్ష్మి, సుగుణమ్మ, గీత పాల్గొన్నారు.

అభివృద్ధికి చర్యలు

చేవెళ్ల: మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు మహిళా సమాఖ్య ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని మండల సమాఖ్య అధ్యక్షురాలు పుష్పలత అన్నారు. మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో సోమవారం మండల మహిళా సమాఖ్య ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మహిళా సమాఖ్యల అభివృద్ధిపై చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లోని మహిళా సంఘాల్లో లేని మహిళలను సంఘాల్లో చేర్పించాలని రుణబీమా, ప్రమాద బీమా చేయించాలని, చిరు వ్యాపారాలను ప్రోత్సహించాలని సూచించారు. బ్యాంక్ రుణాలు ప్రతి ఒక్క సభ్యురాలికి అందేవిధంగా చూడటం, నాటుకోళ్ల పెంపకాన్ని ప్రోత్సహించడం, మహిళా శక్తి క్యాంటీన్‌ల ఏర్పాటు, వడ్డీలేని రుణాలు అందజేయడం తదితర అంశాలపై మహిళా సంఘాల సభ్యులతో చర్చించారు. మహిళా సంఘాల సభ్యులు వీటిని ఉపయోగించుకోవాలన్నారు. సమావేశంలో సమాఖ్య సభ్యులు, ఎంఎస్ సిబ్బంది, ఏపీఎం ఉన్నారు.

మహిళా శక్తిని చాటాలి

కొందుర్గు: ప్రభుత్వం ప్రజాపాలన వారోత్సవాల నిర్వహణలో మహిళా శక్తిని చాటాలని ఏపీఎం జయమాలిని సూచించారు. సోమవారం మండల మహిళా సమాఖ్య భవనంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేంలో ఆమె మాట్లాడారు. ఏడాది కాలంలో మహిళా సంఘాలకు బ్యాంకుల ద్వారా అందిన రుణాలు, వారి ఆర్థిక స్థితిగతుల గురించి చర్చించారు. సమావేశంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శివలీల, సీసీలు సరళ, లక్ష్మి, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఆర్థికాభివృద్ధితోనే దేశ ప్రగతి

షాద్‌నగర్‌రూరల్: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే దేశ ప్రగతి సాధ్యమవుతుందని మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అనురాధ అన్నారు. సోమవారం పట్టణంలోని మహిళా సమాఖ్య భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అనురాధ మాట్లాడుతూ.. ప్రతి మహిళను మహిళా సంఘాల్లో సభ్యులుగా చేర్పించాలని సూచించారు. మహిళలు బ్యాంకులలో తీసుకున్న రుణాల ద్వారా జీవనోపాధిని పెంపొందించుకోవాన్నారు. కార్యక్రమంలో ఏపీఎం నగేష్, మండల మహిళా సమాఖ్య కార్యదర్శి చంద్రమణి, అకౌంటెంట్ ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-3 పరీక్షలు

మొయినాబాద్‌రూరల్: మండలంలో అన్ని కళాశాలల్లో గ్రూప్-3 పరీక్షలు రెండోరోజు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. మండల పరిధిలోని విద్యాజ్యోతి కళాశాలలో 912 మందికి గాను 244, చైతన్య డీమ్డ్ టూబీ యూనివర్సిటీ కళాశాలలో 600లకు గాను 166 మంది, జేబీఐఈటీ ఇంజనీరింగ్ కళాశాలలో 312 మందికి గాను 70 మంది, జేబీఆర్ఈసీ కళాశాలలో 816 మందికి గాను 189 మంది పరీక్షలకు హాజరైనట్లు తహసీల్దార్ గౌతమ్‌కుమార్ తెలిపారు. హిమయత్‌నగర్‌లోని చైతన్య డీమ్డ్ టూబీ కళాశాలలో పరీక్ష కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



విద్యార్థులతో ఉపాధ్యాయులు, గ్రామ నాయకులు

చేవెళ్ల: పాఠాలు నేర్చుకునే విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు తరగతి గదుల్లో పాఠాలు బోధించారు. మండలంలోని ఊరేళ్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులు స్వయంపాలన దినత్సోవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి ఒకరోజు పాఠశాల నిర్వహణ చేపట్టారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించి, బహుమతులు అందజేశారు.

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలి

సీపీఎం చేవెళ్ల డివిజన్ కన్వీనర్ దేవేందర్



మార్కెట్ కార్యాలయం వద్ద మాట్లాడుతున్న నాయకులు

షాబాద్: సర్దార్‌నగర్ మార్కెట్‌లో వెంటనే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని సీపీఎం చేవెళ్ల డివిజన్ కన్వీనర్ అల్లి దేవేందర్ డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని సర్దార్‌నగర్ మార్కెట్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్దార్‌నగర్ మార్కెట్లో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని, రైతులు గత 15 రోజులుగా వరి కోతలు కోస్తున్నట్లు తెలిపారు. తాము పండించిన ధాన్యాన్ని ఎక్కడ అమ్ముకోవాలో తెలియని స్థితిలో రైతులు ఉన్నారన్నారు. అధికారులు స్పందించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభమయ్యేలా చూడాలని కోరారు. లేనిపక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు శ్రీనివాస్, నర్సింహ తదితరులు ఉన్నారు.

విద్యార్థుల అభివృద్ధిలో అధ్యాపకులే కీలకం

ఎన్ఆర్ఎస్ఈ ఇస్రో శాస్త్రవేత్త డా.శివశంకర్



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న శాస్త్రవేత్త శివశంకర్

మొయినాబాద్‌రూరల్: ఉన్నత విద్యలో విద్యార్థుల అభివృద్ధికి అధ్యాపకులే కీలకమని, ఫ్యాకల్టీ అభివృద్ధి మెరుగుపరిచేందుకు ఇలాంటి సదస్సులను నిర్వహించాలని ఎన్ఆర్ఎస్ఈ ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ శివశంకర్ పేర్కొన్నారు. మండల పరిధిలోని విద్యాజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో వారంరోజుల పాటు నిర్వహించే ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కార్యక్రమాన్ని సోమవారం డాక్టర్ ఈ.శివశంకర్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్‌తో మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నారు. వారి భవిష్యత్ అధ్యాపకులపైనే ఆధారపడి ఉంటుందని, నాణ్యమైన విద్యను అందించడంలో ఫ్యాకల్టీ బృందం కృషి చేయాలన్నారు. రాష్ట్రస్థాయి ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం ఎన్ఆర్ఎస్ఈ ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ జయసక్సేన మాట్లాడుతూ.. నేటి సమాజంలో పోటీతత్వం పెరిగిపోయిందని, దానికి అనుగుణంగా విద్యార్థులను అభివృద్ధి చేయడంలో ఫ్యాకల్టీ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో విద్యాజ్యోతి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సాయిబాబారెడ్డి, కళాశాల డీన్ పద్మజ, శ్రీలత, వెంకటాచలం, అనూష, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ మిషన్ లర్నింగ్ విభాగం అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీమెటీరియల్

నందిగామ: విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలని, విద్యతోనే పేదరికాన్ని నిర్మూలించొచ్చని కాంగ్రెస్ నాయకుడు మంకాల శ్రీశైలం అన్నారు. మండల పరిధిలోని చేగూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలోని 160 మంది విద్యార్థులకు ఆయన సోమవారం చేతిరాత మెరుగుపర్చే మెటీరియల్‌తో పాటు 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు సుధాకర్, రాజశేఖర్, శ్రీశైలం, శ్రవణ్, అరవింద్, ప్రవీణ్, సామెల్, మహేశ్, శ్రీనివాస్, శివ, కృష్ణ, రమేశ్, శంకర్, భిక్షపతి, భీమయ్య, యాదయ్య, శ్యాంసుందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.